క్లుప్తంగా

రహదారి పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న డీఈఈ రమణ

మాడుగుల రూరల్: మండలంలో వంటర్లపాలెం- ముకుందపురం రహదారి పనులను మాడుగుల పంచాయతీరాజ్ డీఈఈ ఎ.రమణ శుక్రవారం పరిశీలించారు. ఉపాధి హామీపథకం నిధులు రూ.74 లక్షలతో ఈ నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. రోడ్డు పనులు పరిశీలించి డీఈఈ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వంటర్లపాలెం సర్పంచ్ అల్లాడ నాగేశ్వరావు, స్థానిక నాయకుడు సకలా సూరి బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రామాలయంలో విగ్రహ ప్రతిష్ట

దేవరాపల్లి: మండలంలోని ఎం.అలమండ రామాలయంలో సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నట్టు అలయ కమిటీ చైర్మన్ పోతల లక్ష్మీశంకర్, సర్పంచ్ దాడి జగన్ తెలిపారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొనున్నారని తెలిపారు.

ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం నేడు

దేవరాపల్లి: మండలంలోని పెదనందిపల్లిలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు శనివారం పర్యటిస్తారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు తెలిపారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం వరి విత్తనాలను స్థానిక ఆర్‌బీకేలో డిప్యూటీ సీఎం పంపిణీ చేస్తారన్నారు.

మతసామరస్యంతో మెలగాలి



చిన్నారులకు మతసామరస్యం గురించి వివరిస్తున్న ప్రభాకరరావు

నర్సీపట్నం: అన్ని మతాలు సమానమేనని, మతసామరస్యంతో విద్యార్థులు మెలగాలని విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి.ప్రభాకరరావు తెలిపారు.వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శాఖాగ్రంథాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి పి.దమయంతి హిందీ నంబర్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి



దొండపూడిలో యువకులకు సూచనలిస్తున్న ఎస్‌ఐ విభీషణరావు

రావికమతం: మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలని కొత్తకోట ఎస్‌ఐ విభీషణరావు సూచించారు.దొండపూడిలో ఎస్‌ఐ ఆధ్వర్యంలో విలేజ్ లెవెల్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యసనాలకు బానిసలు కావద్దని చెప్పారు. మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, విక్రయించినా పోలీసులకు తెలియజేయాలని ఎస్‌ఐ కోరారు.

ఆలయ వార్షికోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

రావికమతం: కొత్తకోట దుర్గాదేవి ఆలయ 13వ వార్షికోత్సవాన్ని ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు వేపా రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం వార్షికోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. 15న అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపుతో ఉత్సవం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

యథేచ్ఛగా పెట్రోల్ కల్తీ

● మరమ్మతులకు గురవుతున్న వాహనాలు



చోడవరం: కొన్ని పెట్రోల్ బంకుల్లో వాహనదారులను నిలువునా దోచేస్తున్నారు. కొలతల్లో కోత పెట్టడంతో పాటు కల్తీకి పాల్పడుతూ వినియోగదారుల జేబుకు చిల్లులు పెడుతున్నారు. పెట్రోల్ ధరల భారంతో నలిగిపోతున్న వినియోగదారులను పెట్రోల్ బంకుల యజమానులు, సిబ్బంది నిర్వాకం మరింత కుంగదీస్తోంది. రూ.వేలు, లక్షలు పెట్టి కొనుగోలుచేసిన వాహనాలు ఆయిల్ కల్తీ వల్ల తరచూ పాడై, మెకానిక్ షెడ్లకు చేరుతున్నాయి. ఇప్పుడు ఏ మెకానిక్ షెడ్‌లో చూసినా ఇంజిన్ పాడైన వాహనాలే ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. చోడవరం పరిసరాల్లో సుమారు 15 బంకులు ఉన్నాయి. నిఘా అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో చాలావాటిలో ఆయిల్ కల్తీ ఎక్కువగా జరుగుతోందని స్థానికులు వాపోతున్నారు. పెట్రోల్,డీజిల్‌లో ఇథనాయిల్, ఇతర కెమికల్ ఆయిల్స్ కలిపి కల్తీకి పాల్పడుతున్నారు. కొన్ని బంకుల్లో స్టోరేజ్ ఆయిల్ ట్యాంకర్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల వర్షాలు కురిసిన సమయంలో వర్షపునీరు ట్యాంకుల్లో చేరి ఆయిల్‌లో కలిసిపోతోంది. ఆ ఆయిల్‌నే వాహనాలకు వేస్తున్నారు. పెట్రోల్‌లో నీరు కలుస్తుండడంతో చోడవరం పరిసరాల్లో చాలా వాహనాలు మూలకు చేరుతున్నాయి. చోడవరం, వెంకన్నపాలెం, వడ్డాది, రావికమతం, మాడుగుల, అనకాపల్లి, సబ్బవరం ప్రాంతాల్లో బంకుల్లో ఆయిల్ కల్తీ ఘోరంగా జరుగుతోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. బంకులను ఎప్పటికప్పుడు పరిశీలించి, తనిఖీలు చేయాల్సిన విజిలెన్స్,రెవెన్యూ,తూనికలు–కొలతలు, పౌరసరఫరాల శాఖాధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీలు లేకపోవడం వల్ల పెట్రోల్‌బంకుల యజమానులు ఇష్టారాజ్యంగా కల్తీలకు పాల్పడుతున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులతో వాహనాలు మార్గమధ్యలోనే నిలిచిపోవడం వల్ల దూర ప్రాంతాలకు, అత్యవసర పనులపై వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తక్షణం పెట్రోల్ బంకుల్లో ఆయిల్ కల్తీపై అధికారులు చర్యలు తీసుకోవాలని వాహదారులు కోరుతున్నారు.

వాహనం ఆగిపోయింది

చోడవరంలోని ఓ బంకులో రూ.200 పెట్రోల్ కొట్టించాను. కొద్ది దూరం వెళ్లిన తరువాత వాహనం ఆగిపోయింది. ఎంత ప్రయత్నించిన స్టార్ట్ కాకపోవడంతో మెకానిక్ షెడ్‌కు తీసుకెళ్లాను. ఆయిల్ కల్తీ వల్లే ఇంజిన్ పట్టేసిందని తెలిసింది. పెట్రోల్ బంకుల్లో కల్తీని నివారించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం వల్లే మా వాహనాలు పాడవుతున్నాయి. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలి.

–వెంకటరమణ, వాహనచోదకుడు, వీరవిల్లి.

కల్తీ చేస్తే కఠిన చర్యలు

ఆయిల్ కల్తీ చేస్తే కఠిన చర్యలు తప్పవు. పెట్రోల్ బంకుల్లో తనిఖీలు ముమ్మరం చేస్తాం. ఆయిల్ వల్లే వాహనాలు మరమ్మతులకు గురైనట్టు భావిస్తే ఆ బంకుపై ఫిర్యాదు చేస్తే వెంటనే తనిఖీ చేసి చర్యలు తీసుకుంటాం. ఆయిల్ ట్యాంకర్ల నిర్వహణ సక్రమంగా చేయకపోతే బంకు యజమానులపై చర్యలు తీసుకుంటాం.

–తిరుమలరావు, తహసీల్దార్, చోడవరం

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం



వేచలంలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్



మాడుగుల మోదమాంబ గుడి వద్ద లేఅవుట్‌ను పరిశీలిస్తున్న ప్రభాకర్‌రావు



వై.డి.పేటలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి జి.వి.లక్ష్మి

దేవరాపల్లి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి వి.రవీంద్రనాథ్ లబ్ధిదారులకు సూచించారు.స్థానిక ఎంపీడీవో సీహెచ్. సుబ్బలక్ష్మితో కలిసి వేచలం జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం పరిశీలించారు. లబ్ధిదారులకు సిమెంట్‌తో పాటు ఇనుము తదితర సామగ్రిని సకాలంలో అందజేస్తున్నట్టు చెప్పారు. ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగిరెడ్డి శతారినాయుడు, హౌసింగ్ ఇన్‌చార్జ్ ఏఈ భవ్యతేజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె. చంద్రశేఖర్, స్థానిక పంచాయతీ సెక్రటరీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల : మండల కేంద్రంలోని మోదమాంబ ఆలయం సమీపంలో గల జగనన్న లేఅవుట్‌ను అధికారులతో కలిసి శుక్రవారం మండల ప్రత్యేక అధికారి జి.ప్రభాకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్లలో సౌకర్యాలు పెరుగు పరుస్తున్నట్టు చెప్పారు. లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో మీనాకుమారి, హౌసింగ్ ఏఈ లెక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నాతవరం: ప్రభుత్వ భవన నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి జి.వి.లక్ష్మి ఆదేశించారు. వై.డి.పేట, నాతవరం పంచాయతీల్లో నిర్మాణంలో ఉన్న సచివాలయం, ఆర్బీకే, హెల్త్‌క్లినిక్ భవనాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు.అనంతరం ఆయా గ్రామాల్లో జగనన్న లేఅవుట్లలో ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. నిబంధనలు ప్రకారం ఇళ్లు నిర్మించుకునే వారికి సకాలంలో బిల్లులు చెల్లించడం జరుగుతుందని చెప్పారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో పోలుపర్తి పార్థసారథి, జేఈలు జోగారావు, రాజేష్, వెంకటేశ్వరమ్మ, ఏపీవో చిన్నారావు, ఏపీఎం మర్రి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పథకాలు అందని వారు దరఖాస్తు చేసుకోవాలి



చమ్మచింతలో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి

నాతవరం: అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేస్తోందని వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగ గోపి తెలిపారు. మండలంలో చమ్మచింత పంచాయతీలో శుక్రవారం వలంటీర్లు సచివాలయ ఉద్యోగులు, సర్పంచ్ వెలకాడ కొండ బాబుతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి వివరించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకపోతే వెంటనే దరఖాస్తు చేయాలన్నారు. గ్రామంలో ఇళ్లు మంజూరైన లబ్ధిదారులంతా త్వరితగతిన నిర్మించుకోవాలని సూచించారు. ఇంతవరకు గ్రామంలో రూ.3 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్టు చెప్పారు. రూ.10లక్షల వ్యయంతో ఆంజనేయస్వామి ఆలయం నిర్మించామని, త్వరలో ఎమ్మెల్యేతో ప్రారంభోత్సవం చేస్తామన్నారు.

రాయితీ విత్తనాలకు నమోదు ప్రారంభం

మాడుగుల రూరల్: ఖరీఫ్ సీజన్‌లో సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేసేందుకు ఆర్బీకేల్లో నమోదు కార్యక్రమం ప్రారంభించినట్టు మండల వ్యవసాయాధికారి ఎం.వాసుదేవరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వరి విత్తనాలు బీపీటీ-3290 (సోనా రకం) 30 కిలోల బస్తా రూ.1119 కాగా, సబ్సిడీపోను రూ.819 రైతులు చెల్లించాలని పేర్కొన్నారు. బీపీటీ (సాంబ) 25 కిలోల బస్తా రూ.947.50 కాగా, సబ్సిడీపోను రూ,697.50 చెల్లించాలన్నారు. ఎంటీయూ -1061(ఇంద్ర) 30 కిలోల బస్తా రూ.1143 కాగా, సబ్సిడీపోను రూ.843, ఎంటీయూ–1064(అమర) 30 కిలోలు రూ.1143 కాగా, సబ్సిడీపోను రూ.843 చెల్లించాలని తెలిపారు. వీటితో పాటు ఎంటీయూ–7029 వరి (స్వర్ణ) పూర్తి ధర రూ.1143 కాగా, సబ్సిడీపోను రూ.834, ఆర్‌జీఎల్ 2537 రకం 30 కిలోలు రూ.1134 కాగా, సబ్సిడీ పోను రూ.834, ఎంటీయూ–1124 రకం రూ.1,119 కాగా, సబ్సిడీపోను రూ.819 చెల్లించి పొందవచ్చని పేర్కొన్నారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు

జీలుగు, జనుము, పిల్లి పెసర విత్తనాలు కూడా సబ్సిడీపై విక్రయిస్తున్నట్టు వ్యవసాయాధికారి వాసుదేవరావు తెలిపారు. జీలుగు కిలోల బస్తా సబ్సిడీ పోను రూ. 39.50, జనుము పది కిలోలు రూ.420, పిల్లిపెసర 8 కిలోల బస్తా రూ.388కు విక్రయిస్తున్నట్టు పేర్కొన్నారు.కావలసిన రైతులు ఆర్బీకేల్లో ముందుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఇంగ్లిష్‌పై అవగాహన అవసరం



స్పోకెన్ ఇంగ్లిష్ గురించి వివరిస్తున్న సౌమ్య

కె.కోటపాడు : తెలుగు భాషతో పాటు ఇంగ్లిష్‌పై కూడా విద్యార్థులకు అవగాహన అవసరమని స్థానిక శాఖా గ్రంథాలయాధికారి సౌమ్య అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లిష్ పదాల వాడుక, అర్థాల గురించి ఆమె విద్యార్థులకు తెలిపారు. అనంతరం క్రీడాపోటీలను నిర్వహించారు.



గాంధీజీ జీవిత చరిత్రపై అవగాహన కల్పిస్తున్న లైబ్రేరియన్ శ్రీనివాసరావు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

దేవరాపల్లి: జాతి పిత, మహాత్మ గాంధీ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని స్థానిక శాఖ గ్రంథాలయ అధికారి ఓ.శ్రీనివాసరావు తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు శుక్రవారం గాంధీజీ జీవిత చరిత్రను వివరించారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.

సబ్సిడీపై ఎరువుల పంపిణీ



రైతులకు ఎరువుల బస్తా అందజేస్తున్న దేవి

చీడికాడ: చోడవరం సుగర్స్ ఆధ్వర్యంలో రెండు గ్రామాల రైతులకు రాయితీపై శుక్రవారం ఎరువులు అందజేశారు. చెట్టుపల్లి చెరుకు కాటా వద్ద అర్జునగిరి సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ దేవి వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జునగిరి,చెట్టుపల్లి పంచాయతీలకు మొదటి విడతలో భాగంగా 200 బస్తాలు యూరియా,50 బస్తాల డీఏపీ అందజేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అర్జునగిరి సర్పంచ్ బి.రమాదేవి,చుక్కపల్లి ఎంపీటీసీ సుంకర వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నేతలు బాయిశెట్టి వెంకటరమణ,సుంకర తిరుమలరావు,పాతాళం చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలు బాధ్యతల స్వీకరణ



గునుపూడి హైస్కూల్‌లో విధుల్లో చేరుతున్న హెచ్‌ఎం అపిరెడ్డి వరహాల బాబు



ఎం.కోడూరు హెచ్‌ఎం పుష్ప జోసెఫ్‌ను అభినందిస్తున్న పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అన్నపూరణ

నాతవరం: ప్రభుత్వఆదేశాల మేరకు పాఠశాలల పునఃప్రారంభం నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఎంఈవో తాడి అమృత్‌కుమార్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో హైస్కూళ్లకు ఇటీవల బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు శుక్రవా రం విధుల్లో చేరినట్టు చెప్పారు. నర్సీపట్నం మండలంలో పనిచేసిన అపిరెడ్డి వరహలబాబు గునుపూడి హైస్కూల్‌కు బదిలీపై వచ్చారు. గునుపూడిలో ఇంతవరకు పని చేసిన హెచ్‌ఎం ఎల్.వై.పాత్రుడు యం.బి.పట్నం హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. అనకాపల్లి మండలంలో పని చేసిన హెచ్‌ఎం ఎస్.ఎస్.కుమారి నాతవరం హైస్కూల్‌లో చేరారు. నాతవరంలో పనిచేసిన కాశపు శివరాంప్రసాద్ చమ్మచింత హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. వీరుశుక్రవారం విధుల్లో చేరారని ఎంఈవో తెలిపారు. కొత్తగాబాధ్యతలుస్వీకరించిన హెచ్‌ఎంలకు ఉపాధ్యాయులుశుభాకాంక్షలుతెలిపారు.

మాడుగుల రూరల్: మండలంలోని పలువురు హెచ్‌ఎంలు బదిలీ అయ్యారు. ఎం.కోడూరు హైస్కూలు హెచ్‌ఎంగా పనిచేస్తున్న కె.రామకృష్ణారావు చీడికాడ మండలం తురువోలు హైస్కూలుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జోలాపుట్టు హైస్కూలు హెచ్‌ఎం పుష్ప జోసెఫ్ నియమితులయ్యారు. ఆమె శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వీరనారాయణం హెస్కూ లు హెచ్‌ఎం శ్రీనివాసరావు మునగపాక బదిలీ కాగా, ఆయన స్థానంలోకి మాడుగుల జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పనిచేస్తున్న బి.వి.వి.ఎస్. జగన్నాథరావుబదిలీపై వచ్చారు. మాడుగుల బాలురు హైస్కూలుకు గోపాలపట్నం హైస్కూలు నుంచి రజనీ బదిలీపై వచ్చారు. జి. అగ్రహారం హైస్కూలుకు గెజిటెడ్ హెచ్‌ఎం నియమితులయ్యారు.

50 మందికి వైద్య సేవలు



వైద్యసేవలందిస్తు, వైద్యాధికారి శ్రీవిద్య



కె.సంతపాలెంలో వైద్య పరీక్షలను జరుపుతున్న వైద్యాధికారి నిర్మల

మాకవరపాలెం: మండలంలోని జెడ్.గంగవరం పంచాయతీలో నిర్వహించిన వైద్య శిబిరంలో 50 మందికి వైద్య సేవలు అందించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని, గర్భిణులను వైద్యాధికారి శ్రీవిద్య పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : వ్యాధి ప్రాథమిక దశలో ఉన్నప్పుడే సరైన చికిత్స పొందితే సంపూర్ణ ఆరోగ్యవంతులు కావచ్చని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారిణి నిర్మల అన్నారు. కె.సంతపాలెంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించి, 169 మందికి చికిత్స చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బి.రాము, ఏఎన్‌ఎం శ్రీదేవి, రమణ పాలొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

● 'గడపగడపకు మన ప్రభుత్వం'లో ప్రభుత్వ విప్ కరణం ధరశ్రీ



శ్రీరాంపట్నంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



జె.పి .అగ్రహారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



లబ్ధిదారులకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే గణేష్

చోడవరం/రోలుగుంట: అర్హులందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం శ్రీరాంపట్నం, రోలుగుంట మండలం జె.పి.అగ్రహారంలలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. శ్రీరాంపట్నంలో స్థానిక సమస్యలను గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకుడు నక్కా వరహాలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వివిధ కారణాలతో పలు పథకాలు మంజూరు కాని కొందరు తమ సమస్యను తెలియజేయడంతో మంజూరయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, తహసీల్దార్ తిరుమలరావు, పంచాయతీరాజ్ డీఈఈ ప్రసాద్, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నాగులాపల్లి రాంబాబు, ఎంపీటీసీ మంగ జగన్ పాల్గొన్నారు. రోలుగుంట మండలం జె.పి.అగ్రహారంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీకి గ్రామస్తులు అడగడుగునా స్వాగతం పలికారు. దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఇనాం భూసమస్య పరిష్కారంలో ధర్మశ్రీ చొరవ చూపడంపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ధర్మశ్రీ మాట్లాడుతూ సర్పంచ్ దంపతులు పద్మ, వెంకటసత్తిబాబు,మరి కొంతమంది గ్రామ నాయకుల సహకారంతో ఇనాం భూ సమస్య పరిష్కారం చేయగలగడం ఎంతో ఆనందంగా ఉందని ధర్మశ్రీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ టి.వి.రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మద్దు అప్పలనాయుడు, సర్పంచ్‌లు లగుడు కృష్ణం నాయుడు, పాచిలి రామకృష్ణ, ఎంపీటీసీ గొర్లె రామన్ ,రోలుగుంట పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి మద్దు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం వై.ఎస్.జగన్ ధ్యేయం

– ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

మాకవరపాలెం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కృషి చేస్తున్నారని, వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ మద్దతుగా నిలవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ కోరారు. మండలంలోని దుంగలవానిపాలెం, జెడ్.గంగవరం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు దుంగల సత్యనారాయణ, కచ్చళ్ల కృష్ణ, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేసిన ఎమ్మెల్యే, సమస్యలను తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్లి వరలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ చిటికెల రమణ, నాయకులు భద్రాచలం, బొడ్డు గోవిందరావు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను,ఎంపీడీవో అరుణశ్రీ, అధికారులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో మొక్కలు నాటే కార్యక్రమం



మొక్క నాటుతున్న సంఘం ప్రతినిధులు

చోడవరం: రాయపురాజుపేట పీఏసీఎస్ ఆవరణంలో శుక్రవారం మొక్కలు నాటేకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి బొడ్డేడ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రధాన రహదారిపై కూడా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ కామాక నూకరాజు, బొడ్డేడ సన్యాసిరావు, సీఈవో మల్ల సంతోషరావు, సిబ్బంది మళ్ల రోహిణి, బొడ్డేడ రామఅప్పారావు పాల్గొన్నారు.

నేడు వినాయకుని విగ్రహప్రతిష్టాపన

నాతవరం: మండల కేంద్రం నాతవరంలోని ఇందిరమ్మ మోడల్ కాలనీలో నూతనంగా నిర్మించిన వినాయకుని ఆలయంలో శనివారం విగ్రహప్రతిష్ఠాపన జరపనున్నారు. ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, డీసీసీబీ చైర్‌పర్సన్ చింతకాయల అనిత, సన్యాసిపాత్రుడు దంపతులు, మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని నాతవరం వైస్ సర్పంచ్ కరక అప్పలరాజు తెలిపారు. ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా రెండు రోజులుగా ప్రత్యేక పూజలు, యాగాలు నిర్వహిస్తున్నారు. ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దారు.